మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఓటింగ్ కోసం గుర్తింపు కార్డులలో

ఏదైనా ఓకే

గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త: ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. యం. సంతోష్ సూచించారు.1) ఓటర్ కార్డు 2) ఆధార్ కార్డు 3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్ 5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు 6) డ్రైవింగ్ లైసెన్స్ 7) పాన్ కార్డ్ 8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు9) ఇండియన్ పాస్పోర్ట్10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్11) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు12) ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు13) దివ్యాంగుల గుర్తింపు కార్డు14) పట్టాదార్ పాస్ పుస్తకం15) రేషన్ కార్డు 16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు. పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ సంతోష్ కోరారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలిస్తున్న వనపర్తి కలెక్టర్

మొదటి విడత

ఎన్నికలకు సర్వం సిద్ధం

- బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది
- ప్రజలు నిర్భయంగా నచ్చిన వారికి ఓట్లు వేయండి
- జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న మొదటి విడత 5 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛా యుత వాతావరణములో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీ గా చేయడం జరిగిందని, ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమకు నచ్చిన అభ్యర్థికి వేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండ, భయభ్రాంతులకు గురికాకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకో వాలని సూచించారు. బుధవారం గోపాల్‌పేట, ఏదుల మండల కేంద్రా ల్లోని ఎంపీడీఓకార్యాలయల ఆవరణంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఏదుల మండలంలోని 11 గ్రామ పం చాయతీల సర్పంచి స్థానాలు, 100వార్డు మెంబర్లు,గోపాల్‌పేట మండ ల పరిధిలో 13 సర్పంచి స్థానాలకు, 119 వార్డు మెంబర్లు, రేవల్లి మండలంలో 9 సర్పంచి, 78 వార్డు మెంబర్లు, పెద్దమందడి మండల పరిధిలో 22 సర్పంచి, 180 వార్డు మెంబర్లు , ఘనపూర్ మండల పరిధిలో 27 సర్పంచి, 198 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం ఎన్నికలు నిర్వహించేందుకు గాను పోలింగ్ సిబ్బంది మెటీరియల్ తీసుకొని తరలి వెళ్ళారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతులను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రం ముందు ఫారం 9 లో అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తు పోస్టర్ అతికించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లను తీసుకొని కేటాయించిన గ్రామ పంచాయతీకి రూట్ వారిగా బస్సులో తరలి వెళ్ళారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్, ఎంపీఓ తదితరులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు.

ప్రజలు వంద శాతం

ఓటింగ్‌లో పాల్గొనాలి

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 10 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో మొదటి విడత పం చాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్వహించే తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆయా మండలాల పరిధిలోని ఓటర్లు రేపు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే పోలింగ్ ప్రక్రియలో ఓటర్లు స్వచ్ఛందంగా 100 శాతం భాగ్యస్వామ్యం కావాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం వంటిదని, ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం కల్పించిందని సూచించారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిణతిని చాటాలన్నారు. తమ ఓటు హక్కుతో గ్రామాల అభివృద్ధికి నిస్వార్థంగా పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ ప్రక్రియలో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచడానికి తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. కుల, మతాలు, జాతి భేదం లేకుండా రాజ్యాంగం తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేసే అవకాశాన్ని ఇచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. 1,118 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు స్లిప్పులు పంపిణీ చేశామని, ఇంకా అందని వారు ఆయా పరిధిలోని బీఎల్ఓల నుంచి పొందవచ్చునన్నారు. ఓటరు స్లిప్పులు లేకపోయినా గుర్తింపు కార్డుతో వెళ్లి సంబంధిత పోలింగ్ కేంద్రంలో వివరాలు తెలియజేసి ఓటు హక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఓటర్లు తమ వెంట ఏదైనా ఫొటో గుర్తింపు కార్డు తీసుకొని రావాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ రేపు ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్లను కోరారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ

వనపర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గోపాల్‌పేట్ మండలంలోని పోలికపాడు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి పరిశీలించారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగేందుకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలందరూ పోలీసులకు సహకరించాల్సిందిగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, గోపాల్‌పేట ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

నేడు పోలింగ్

- తొలివిడుత స్థానిక ఎన్నికలకు సర్వం సిద్ధం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 550పంచాయతీలు
- 58జీపీలు ఏకగ్రీవం.. 492 పంచాయతీల్లో ఎన్నికలు
- మధ్యాహ్నం 2తర్వాత కౌంటింగ్
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 10, ప్రభాతవార్త : స్థానిక ఎన్నికల తొలి విడుతకు నేటితో తెర పడనున్నది. నేటి ఉదయం 7గంటల నుంచి 1గంట వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగనున్నది. ఇదే రోజు మధ్యాహ్నం 2గం టల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ కూడా నిర్వ హించి సాయంత్రంలోగా ఫలితాలు వెల్లడించనున్నారు. ఈమేరకు అధికారం యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మందు పంపిణీపై ప్రత్యేక నిఘా పెంచింది. ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీల ఆధ్వర్యంలో పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకున్నది. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను పెంచారు. ఉమ్మడి పాలమూరులోని 550 పంచాయతీలకు తొలిదశ నోటిఫికేషన్ విడుదల చేయగా అందులో 58పంచాయతీలు ఏకగ్రీవం కాగా 42జీపీల్లో ఎన్నికలు జరగనున్నాయి. నేడు ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో విద్యాశాఖ పాఠశాలలకు సెలవులు ప్రకటించగా, నేటి సాయంత్రం వరకు మద్యం దుకాణాలు సైతం మూసివేయనున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 11న జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయినీదేవి, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్ విజయేంద్ర బోయి కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే గండీడ్,నవాబ్ పేట, రాజాపూర్,మహమ్మదాబాద్,మహబూబ్ నగర్ అనే ఐదు మండలాల పరిధిలో మంగళవారం (డిసెంబర్ 9) సాయంత్రం 5:00 గంటలకు ప్రచారం ముగిసిందని తెలిపారు. ఎన్నికలు జరుగనున్న మండలాల్లో నిషేధాజ్ఞలు మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి (బీఎన్ఎస్ 163)అమలులోకి ఉండనున్నది. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. మద్యం దుకాణాలు బంద్ మంగళవారం(డిసెంబర్ 9) సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 11 వ తేదీ పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు పోలింగ్ జరిగే ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలు బంద్ చేసి ఉంటాయి. పోలింగ్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. పోలింగ్ ముగిసిన అనంతరం, గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుందని,లెక్కింపు పూర్తి అయిన తర్వాత ఫలితాల వెల్లడించనున్నారు.

మొదటి విడుత ఎన్నికలు జరిగే పంచాయితీల వివరాలు

జిల్లా	గ్రామపంచాయతీలు	ఏకగ్రీవాలు	ఎన్నికలు జరిగేవి
మహబూబ్‌గర్	139	10	129
నాగర్‌కర్నూల్	151	14	137
వనపర్తి	87	05	82
జోగులాంబ గద్వాల	106	15	91
నారాయణపేట	67	14	53

మొదటి విడత పోలింగ్‌కు అంతా రెడీ

- ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించిన నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

అధికారులను తరలించేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు

కల్వకుర్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త:మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం కల్వకుర్తి ఊరుకొండ మండలాల కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఎన్నికల సిబ్బందిచే తరలించే ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పరిశీలించారు. కల్వకుర్తి, ఊర్కొండ మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ బాదావత్ సంతోష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ బుధవారం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించి, పీ.ఓ,ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్ని హాజరయ్యారా లేదా అనే అంశాన్ని సమీక్షించారు. పోలింగ్ అధికారులకు అందజేస్తున్న పోలింగ్ మెటీరియల్‌ను స్వయంగా చెక్ చేసి, పంపిణీ ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. పోలింగ్ సిబ్బంది, ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కూడా కలెక్టర్ పరిశీలించి, సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని మైక్రో అబ్జర్వర్‌లకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామాగ్రిని కేంద్రాల వారీగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలని, బ్యాలెట్ పత్రాలను ప్రత్యేక జాగ్రత్తతో చెక్కు చేసి ప్యాక్ చేయాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అన్ని ఏర్పాట్లను మరోసారి నిర్ధారించుకోవాలని సూచించారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పోలింగ్ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు ప్రత్యేక డెస్కులను కలెక్టర్ పర్యవేక్షి ంచారు. బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్ పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఎక్కడ ఆలసత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు సరి చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో బందోబస్తు కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు మరియు పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్, మార్గ సౌకర్యాలు సమగ్రంగా ఉండేలా చూడాలని, ఏవైనా లోపాలు కనిపించిన వెంటనే తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎన్నికల విధులపై నిర్లక్ష్యం

- గండీడ్ జోనల్ అధికారికి షోకాజ్ నోటీసులు

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్10,ప్రభాతవార్త : మొదటి విడత పంచాయతీ ఎన్నికలలో విధుల పట్ల నిరక్ష్యం వహించిన గండీడ్ జోనల్ అధికారికి షోకాజ్ నోటీస్ జారీ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో నిరక్ష్యం వహించిన గండీడ్ మండలం లో జోనల్ అధికారికి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయేందిర బోయి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గండీడ్ మండలంలో విశ్వ భారతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి పోలింగ్ బృందాలకు సామాగ్రి పంపిణీ పర్యవేక్షించారు. కలెక్టర్ ఉదయం 10.30గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్‌సందర్శించిన సమయంలో జోనల్ అధికారిగా నియమించిన పంచాయతీ రాజ్, ఏఈ గండీడ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు రాక పోవడం, విధుల పట్ల నిరక్ష్యం వహించడం కారణంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఎన్నికల విధుల్లో నియమించిన అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న వీసీ శ్రీనివాస్

అద్భుతాలు సృష్టించాలి

- ప్రతి చాలెంజ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాలి
- ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్
- పీయూలో "ఛాలెంజెస్ ఫేసింగ్ బై ఉమెన్ అండ్ యూత్" కార్యక్రమం

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్10,ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో ఎన్ ఎస్ ఎస్ సెల్ బియాండ్ యువర్ మైండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓరియంటేషన్‌అఫ్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ ఆన్ "ఛాలెంజెస్ ఫేసింగ్ బై ఉమెన్ అండ్ యూత్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్,రిజిస్ట్రార్ పి. రమేష్ బాబు కీ నోట్ స్పీకర్‌గా ప్రొఫెసర్ సరోజ గుళ్ళపల్లి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో ఎదురైనా ప్రతి ఛాలెంజ్ను ఎంతో సమర్థంగా ఎదుర్కోవాలని, భావోద్వేగాలను నియంత్రించుకోవాలని, ప్రతి ఛాలెంజ్‌ను మంచి అవకాశంగా మార్చుకొని అద్భుతాలు సృష్టించాలని, యువతకు ప్రస్తుతం విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పట్టు సాధించి ఉద్యోగ అవకాశాలు పొందాలని, తెలంగాణ రాష్ట్ర వాప్తంగా నిర్వహించిన స్పోర్ట్స్ ఆర్చరీలో -మిగతా3లో..

పోలింగ్ కేంద్రల వద్ద

భద్రత కట్టుదిట్టం

- తొలి విడుత పంచాయతీ ఎన్నికలకు సిద్ధం
- ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలి
- తటస్థంగా, నిష్పక్షపాతంగా ప్రవర్తించాలి
- పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ జానకీ సూచనలు

హాజరైన అధికారులు, సిబ్బంది

సూచనలు చేస్తున్న ఎస్పీ జానకీ

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్10, ప్రభాతవార్త : తొలి విడుత పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినట్లు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. గురువారం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అక్కడ ఎన్నికల సామగ్రి పంపిణీ, సిబ్బంది హాజరు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ అక్కడ పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి ఈరోజు పంపిణీ సమయంలో మరియు రేపు జరిగే పోలింగ్ రోజున పాటించాల్సిన విధుల గురించి వివరంగా సూచనలు ఇచ్చారు.

ఎస్పీ గారి సూచనలు

- పోలింగ్ రోజున గ్రామాల్లో శాంతి-భద్రతలను కాపాడేందుకు ప్రతి పోలీసు ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలి.
- ప్రజలను ప్రభావితం చేసే ప్రయత్నాలు, గుంపులుగా తిరగడం, గొడవలు వంటి వాటిని వెంటనే అరికట్టాలి.
- పరిస్థితులను బట్టి సిబ్బంది చురుకుగా, వేగంగా స్పందించాలని సూచించారు.
- పంపిణీ సమయంలో ఆలస్యం లేకుండా సమయానికి పనిచేయాలని, సామగ్రిని జాగ్రత్తగా చూడాలని చెప్పారు.
- పోలింగ్ కేంద్రాల వద్ద తటస్థంగా, నిష్పాక్షికంగా ప్రవర్తించాలని గుర్తు చేశారు.
- ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలి.
- వృద్ధులు, వికలాంగులు వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న ఓటర్లకు సహకారం అందించాలి.
- పోలింగ్ కేంద్రాల చుట్టూ అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు కనిపిస్తే వెంటనే -మిగతా3లో..

మొదటి విడత పోలింగ్ నేపథ్యంలో

ఈనెల 11న వేతనంతో కూడిన సెలవు

-నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 10 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మొదటి విడతగా ఈ నెల 11న పోలింగ్ జరుగనున్న మండలాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటిదశ ఎన్నికలు నిర్వహించనున్న కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, వంగూరు, తాడూరు, తెల్కపల్లి ఆరు మండలాల్లో అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్ వ్యాపార, వాణిజ్యసంస్థల యాజమాన్యాలు వారివద్ద పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి ఓటుహక్కును వినియోగించుకునేలా తగిన వెసులుబాటు కల్పిస్తూ అనుమతిస్చాలన్నారు. కాగా ఎన్నికలనిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలుగా వినియోగిస్తున్న విద్యా సంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు ఈ నెల 10, 11వతేదీలలో రెండురోజుల పాటు సెలవుదినాలుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి

అభివృద్ధికి సహకరించండి : మార్కెట్ కమిటి చైర్మన్

ప్రచారం నిర్వహిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

ఆత్మకూర్ డిసెంబర్ 10, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలను ఆశీర్వదిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా విజ్ఞప్తి చేశారు. బుధవారం రోజు ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణాపురం మరియు పిన్నంచర్ల తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు సొంతింటి కలను నిర్వీర్యం చేసిన బారాస ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి మద్దతు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి పేదవాడి ఇంటికి చేర్చడమే కాంగ్రెస్ పార్టీ దయమని అందులో భాగంగానే ప్రతి నిరుపేద కుటుంబానికి గూడు సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు. అంతేకాకుండా అధికార పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుకారం నాయక్,, అశోక్, గంగాధర్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైరస్ తెగుళ్ళతో మోడు బారుతున్న వేప చెట్లు

మండలంలోని వేప చెట్లు ఎండిపోతున్న దృశ్యం

వీపనగండ్ల డిసెంబర్ 10, ప్రభాతవార్త: చలికాలం తీవ్రమవుతున్న కొద్దీ ప్రకృతిలో ఉన్న వేప చెట్లు ఒక్కొక్కటి మోడు బారుతున్నాయి. ఈసారి వర్షాలు మెండుగా కురిసినప్పటికీ వాతావరణం మార్పు దృశ్యన లేక ఇతరత్రా ఏమైనా ఉండవచ్చు అని వైరస్ తెగులు సోకి వేప చెట్లు ఆకులంతా ఎండిపోయి మోడు బారినట్లు కనిపిస్తున్నాయి. ఈ విధంగా రావడం వల్ల ప్రజలు వింతగా చర్చించుకుంటున్నారు. వీటికి శాస్త్రీయంగా ఏ మందులు వాడితే ఈ రకంగా వేపచెట్లు పచ్చదనానికి వస్తాయి అనే ఆలోచన ప్రజల్లో రేకెత్తిస్తుంది. వేప చెట్లకు వైరస్ తెగులు రావడం వల్ల ప్రజలు ఒక్కోరకంగా మూఢనమ్మకాలను ఆలోచన చేస్తున్నారు. ఈ రకంగా రావడం వల్ల ప్రకృతిలో ఏదో వింత జరుగుతుంది అని అనుకుంటున్నారు. వీటికి సంబంధించి వాస్తవంగా ఎండాకాలంలో వేప చెట్లు ఎండిపోతున్నాయి. అంటే ఒక రకంగా నీటి వల్ల తేమ లేకపోవడం వల్ల ఎండిపోతున్నాయని విషయాన్ని పరిగణించవచ్చు కానీ చలికాలం తీవ్రమవుతున్న కొద్ది చెట్లల్లో మార్పు ఎండిపోతున్న విధంగా కానరావడంతో ప్రజలు ఇస్మాయిల్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై శాస్త్రవేత్తలు గ్రామీణ ప్రాంతంలో పర్యటించి వాటి పరిరక్షణ కోసం కృషి చేయవలసి ఉంటుందని అంటున్నారు.

గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

మృతుడికి నివాళులర్పిస్తున్న నాయకులు

నర్వ, డిసెంబరు 10 ప్రభాతవార్త: నర్వ మండల పరిధిలోని రాయి కోడ్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటయ్య (48) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. రోజు మాదిరిగా పొలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత సాయంత్రం సమయంలో ఒక్కసారిగాగుండెపోటు రావడంతో ఆయన ఇంటివద్ద కుప్పకూలి పోయాడు. హుటాహుటిన నర్వ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం తీసుకెళ్లాలని ఆసుపత్రి సిబ్బంది సూచించడంతో మక్తల్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే బంధువు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రాయి కోడ్ వాసి పుల్లరి ఆనంద్ బుధవారం వెంకటయ్య నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పి అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు అందజేశారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక్క కుమారుడు ఉన్నారు. అనంతరం సీనియర్ నాయకులు ఆనంద్ మాట్లాడుతూ వెంకటయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

తపస్ వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దముందడి, డిసెంబరు 10 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తపస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో తపస్ నూతన జిల్లా అధ్యక్షునిగా బి. కృష్ణ, ఎస్ఎ (ఫిజికల్ సైన్స్) జిల్లా పరిషత్ (బాలురు) ఉన్నత పాఠశాల ఆత్మకూరు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిజి శశివర్ధన్, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమ్మపల్లి, పెద్ద మందడి మండలం గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం జోనల్ ఇంఛార్జులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా పరిశీలకులు అరవింద్ ప్రకాష్, మాజీ వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.అమరేందర్ రెడ్డి, సిజి విష్ణువర్ధన్, తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

జిఎంఆర్ సహకారంతో

గ్రామాభివృద్ధికి అవకాశం ఇవ్వండి

కౌకుంట్ల కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉల్లి నరేష్

దేవరకద్ర, డిసెంబరు 10 ప్రభాతవార్త: దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి అవకాశం ఇవ్వాలని కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉల్లి నరేష్ కుమార్ కోరారు. కౌకుంట్ల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఉల్లి నరేష్ బుధవారం గ్రామంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానన్నారు. గ్రామస్తులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారిని అన్ని విధాలుగా ఆదుకోవడానికి ప్రయత్నిస్తానన్నారు. అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తానన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనను గెలిపిస్తే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. కాబట్టి గ్రామాన్ని అన్ని రకాలుగా సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దడానికి ఆస్కారం ఉంటుందన్నారు. కావున తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నరేష్ కుమార్ గ్రామస్తులను కోరారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులను అభినందించిన ఎమ్మెల్యే

ఏకగ్రీవంగా ఎన్నికైన భూత్పూర్ మండల సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్, డిసెంబర్ 10, ప్రభాతవార్త : భూత్పూర్ మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు గాను ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ బలపరిచిన ఐదుగురు సర్పంచులు, ఐదుగురు ఉపసర్పంచులు, వార్డు సభ్యుల్ని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన భూత్పూర్ మండలానికి సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు బుధవారం ఎమ్మెల్యే జీఎంఆర్ స్వగ్రామం దమగ్నాపూర్‌కు స్వయంగా వెళ్లి కలిసినప్పుడు ఎమ్మెల్యే జీఎంఆర్ వీరికి శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్క రించి అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు తారునాయక్(ఏవీఆర్ కాలనీ), ఆర్ లక్ష్మమ్మ రఘుపతిరెడ్డి(భట్టుపల్లి), మున్ని సైదు నాయక్ (చౌలతండా), సుశీలమ్మ(పెద్దతండా), కల్పనా శ్రీధర్‌రెడ్డి(తాటికొండ)లతో పాటు ఉపసర్పంచులు జైపాల్‌నాయక్, తల్జానాయక్, బాలు నాయక్‌లను ఎమ్మెల్యే జీఎంఆర్ శాలువలతో సత్కరించి అభినందించారు.

ఎన్నికైన సర్పంచులు గ్రామాభివృద్ధికి పాటుపడాలి

-దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)

గ్రామాభివృద్ధే ధ్యేయంగా సేవా భావంతో ప్రజల కోసం ఎన్నుకోబడిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాభివృద్ధి కోసంపాటు పడాలని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ వారిని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మాచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడు తూ గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించుకుని గ్రామాల అభివృద్ధి కోసం ఆహర్నిశలు శ్రమించాలని ఎమ్మెల్యే జీఎంఆర్ సూచిం చారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులకు తన వంతు పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీనుంచి ఏక గ్రీవంగా ఎన్నికైన ఉపసర్పంచులు జైపాల్ నాయక్, తుల్జానాయక్, బాలునాయక్‌లు ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే జీఎంఆర్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండలంలో ఐదుగురు సర్పంచుల ఏకగ్రీవం కోసం ఆహర్నిశలు శ్రమించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత

1050 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో మూడంచెల భద్రత

ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేదు

ఎన్నికల విధులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నియమావళిని అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తాం

అధికారులు, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన జిల్లా ఎస్పీ

బందోబస్తులో పాల్గొనే పోలీసులకు దిశా నిర్దేశం చేస్తున్న జిల్లా ఎస్పీ

వనపర్తి, డిసెంబరు 10 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా, నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ డి.సునిత రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని నాగవరం ఇందూ గార్డెన్ ఫంక్షన్ హాలులో ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మొదటి విడత స్థానిక సర్పంచ్ ఎన్నికలు గురువారం రోజు వనపర్తి జిల్లాలో పెద్దమందడి, ఖిల్లా ఘనపూర్, గోపాల్ పేట్, రేవల్లి, ఎదుల మండలాలలో మొత్తం 87 గ్రామ పంచాయితీలకుగాను 5 ఏకగ్రీవం కాగా, 82గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, 1050మంది పోలీస్ అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా బందోబస్తు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా క్రమశిక్షణతో పనిచేయాలని ఎస్పీ ఆదేశించారు. ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు చేరుకుని, ఓటర్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధించబడిందని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనిస్తే వెంటనే స్పందించాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పికెటింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ వంటి ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం అనుమతించబడదని స్పష్టం చేశారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేయాలని ఎన్నికల సమయంలో ఉద్రిక్తత సృష్టించడం, గుంపులు గుమికూడడం, ఓటర్లపై ఒత్తిడి చేయడం వంటి చర్యలు జరిగితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సీసీఎస్ సీఐ అశోక్ కుమార్,

కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ ఎన్నికల విధులకు వెళుతున్న అధికారులు ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుళ్ళు, హోంగార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉమ్మడి మండలంలో సర్పంచ్ బరిలో 79 మంది అభ్యర్థులు

ఏకగ్రీవ సర్పంచుగా నియామక పత్రం అందుకుంటున్న చిన్న మోహన్ గౌడ్

ఇటిక్యాల డిసెంబర్ 10, ప్రభాతవార్త: ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని 29 గ్రామపంచాయతీలకు ఈనెల 17వ తేదీన మూడవ విడత సర్పంచ్. వార్డ్ మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఇటిక్యాల మండలంలో వావిలాల. మొగలి రావల్ చెరువు గ్రామాలు. కొత్త ఎర్రవల్లి మండలం ఆర్. గార్లపాడు గ్రామ కలుపుకొని 3 గ్రామాల సర్పంచు. వార్డు మెంబర్లు విత్ డ్రా అనంతరం ఏకగ్రీవం అయ్యాయి. ఇటిక్యాల మండలంలోని 2 గ్రామాలు ఏకగ్రీవం పోను 12 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తుండగా 32 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారు. అలాగే 130 వార్డులలో నామినేషన్ల విత్ డ్రా అనంతరం 43 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఇందులో వావిలాల 10. సాతర్లలో 10. గోపాల్ దీన్నే లో 8. మొగలి రావాల్ చెరువు లో 8. బుడ్డారెడ్డిపల్లిలో 4. నక్కలపల్లి గ్రామపంచాయతీ లోని కొత్త దేవరపల్లి గ్రామంలో 3 వార్డులు ఏకగ్రీవమైనట్లు ఎంపీడీవో మహ్మద్ అజార్ మోహియుద్దిన్ తెలిపారు. మిగతా 12 గ్రామాలలో సర్పంచులకు. ఈ పంచాయతీలలోని 87 వార్డులకు ఈనెల 17న ఎన్నికలు నిర్వహిస్తుండగా 193 మంది అభ్యర్థులు వార్డు మెంబర్ల బరిలో ఉన్నారు. ప్రధానంగా సర్పంచ్ స్థానాలకు పెద్దదిన్నెలో 6 మంది. ఇటిక్యాలలో 4 గురు. గోపాల్ దీన్నే లో ముగ్గురు. మిగతా 9 గ్రామాలలో గ్రామానికి ఇద్దరు చొప్పున సర్పంచ్ స్థానాలకు ఎన్నికల బరిలో నిలిచారు. అలాగే కొత్త ఎర్రవల్లి మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉండగా ఆర్. గార్లపాడు గ్రామంలో సర్పంచ్ గా తిమ్మారెడ్డి. 10 వార్డ్ మెంబర్లు విత్ డ్రా అనంతరం ఏకగ్రీవమయ్యాయి. మిగతా 14 గ్రామాలలో మొత్తం 144 వార్డులు ఉండగా 23 వార్డులు ఏకగ్రీవం కాగా ఇంకా 121 వార్డులకు. 14 గ్రామపంచాయతీల సర్పంచులకు ఈనెల 17న ఎన్నికల నిర్వహిస్తుండగా సర్పంచ్ స్థానాలకు 47 మంది అభ్యర్థులు. 121 వార్డులకు 273 మంది వార్డు మెంబర్లు బరిలో నిలిచినట్లు ఉమ్మడి మండలంలో 466 మంది వార్డ్ మెంబర్లు బరిలో ఉన్నట్లు ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్ తెలిపారు..

నివాళి అర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి

ఆత్మకూర్ డిసెంబర్ 10, ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సామాజికవేత్త పండుగ సాయన్న వర్ధంతి వేడుకలను ఆత్మకూరు పట్టణం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముదిరాజ్ సంఘం కార్యాలయంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆత్మకూరు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా విస్తరింప చేయడంలో అండగా సాయన్న కృషి అయినదని పండుగ సాయన్న ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్క ముదిరాజు బిడ్డ తమ వంతు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల శ్రీనివాసులు, నాగరాజు, శివ, శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం

మానవ హక్కులను హరించడం ప్రమాదకరం.. మానవ హక్కులను ప్రజలకు అందించాలి

మాట్లాడుతున్న మక్తల్ డిప్యూటీ తహసిల్దార్ పుష్పలత

మక్తల్ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పుడమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ హక్కులు మన భవిష్యత్తు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు పుడమి ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటపతి రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పుడమి ఫౌండేషన్ రాజ్యాంగపు హక్కులను ప్రచారం చేయడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని ప్రజలు రాజ్యాంగ విలువల పట్ల కట్టుబడి ఉండాలని రాజ్యాంగ అమలు కోసం హక్కుల ను హరించి వేసినప్పుడు ప్రజలు ప్రశ్నిస్తూ ముందుకు వచ్చినప్పుడే రాజ్యాంగపు హక్కులను కాపాడుకుంటామని అన్నారు. ప్రధాన వక్తవగా పాల్గొన్న మక్తల్ డిప్యూటీ తహసిల్దార్ పుష్పలత మాట్లాడుతూ మన రాజ్యాంగంలో అత్యున్నతమైన మానవ హక్కులను కాపాడు కోవడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. హక్కుల ఉల్లంఘన జరిగితే తప్పనిసరిగా మాట్లాడాలని లేదా అత్యున్నత న్యాయస్థానాలను ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి మాట్లాడుతూభారత రాజ్యాంగం హామీ పడ్డ మాన వ హక్కులలో ప్రధానమైనవి జీవించే హక్కు, విద్య హక్కు, ఆరోగ్యంగా ఉండే హక్కు, ఆత్మగౌరవంగా బతికే హక్కులు ప్రధానమైనవి అని అన్నారు. ప్రభుత్వాలు మానవ హక్కులను కాల రాయడంలో ముందుకెళ్తున్నాయని ప్రశ్నించేవారు లేకపోతే హక్కులను కాపాడుకో వడం కష్టమేనని అన్నారు. పేద అట్టడుగు వర్గాలకు విద్యాహక్కు చట్టాన్ని జీవించే హక్కును కాలరాస్తూ ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాల ను మార్కెట్లో పెట్టి అమ్ముకోవడం ప్రారంభించాయని దీనిని రాజ్యాంగ వ్యతిరేకమైన చర్యగా చూడాలని అన్నారు. మనిషి జీవించే హక్కును కాలరాసే హక్కు ప్రభుత్వాలకు లేదని దొంగల పేరుతో ఇలా అనేక రకాల ముద్రలు వేసి మనుషులనే ప్రభుత్వాలు చంపివేయడం చట్ట వ్యతిరేకమైన చర్యని మనుషులు ప్రాథమిక హక్కులను హరించడమే అవుతుందని అన్నారు. ఆర్టిఐ సమాచార హక్కు చట్టం నారాయణ మాట్లాడుతూ మానవ హక్కులను ప్రతి విద్యార్థి తెలుసుకొని ఆ హక్కుల సాధన కోసం కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ దేశంలో ఇంకా బాల కార్మికుల వ్యవస్థ, బాల్య వివాహాలు, అంటరానితనం కొనసాగడం అంటే మానవ హక్కులను ప్రభుత్వాలు కుట్రపూరితంగా హరించి వేయటమేనని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పుష్పలత, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, సమాచార హక్కు చట్టం నాయకులు నారాయణ, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, పుడమి ఫౌండేషన్ సభ్యులు శేఖర్, రవికుమార్, అంజి, అశోక్, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పదిలో ఉత్తీర్ణత వంద శాతం సాధించాలి

ఉప్పునుంతల, డిసెంబర్ 10, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని బుధవారం మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మాట్లాడుతూ ఈ సంవత్సరం పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఇప్పటినుంచి విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. విద్యార్థినిలకు విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని స్పెషలా ఫీసర్ సైదాకు సూచించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం పరిసర ప్రాంతాలను, వంటగది పరిశీలించారు. మండల విద్యాధికారి చంద్రశేఖర్ తోపాటు స్పెషలాఫీసర్ సైదా, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోండి

చిన్నచింతకుంట, డిసెంబరు 10 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ సంస్థల పని చేస్తున్న వారు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇతర సంస్థలో పనిచేసే వారు ఫారం 14 ధృవపత్రంతోపాటు ఆధార్, ఉద్యోగ పత్రం సమర్పించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. బుధవారం 33 మంది పోస్టర్ బ్యాలెన్స్ కు దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు.

జిల్లాస్థాయి అండర్ 14 ఖోఖో క్రీడా పోటీల విజేతలు

విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

మక్తల్ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త: మక్తల్ మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని లో ఈ నెల 9న పాఠశాల ఫిజికల్ డైరెక్ట

ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీల కన్వెన్షన్ విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ పీయూ అధ్యక్షుడు బత్తిని రాము

మాట్లాడుతున్న బత్తిని రాము

మహబూబ్‌నగర్,డిసెంబర్10,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వవిద్యాలయాల సమస్యలను పరిష్కారం కోరుతూ భవిష్యత్తు ఉద్యమాన్ని నిర్మించడం కోసం పాలమూరు యూనివర్సిటీ వేదికగా 2026 జనవరి 7,8,9 తేదీలలో నిర్వహిస్తున్న రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ పీయూ అధ్యక్షుడు బత్తిని రాము కోరారు. ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని పీజీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బత్తిని రాము మాట్లాడుతూ ఈ కన్వెన్షన్ కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలనుండి ప్రతినిధులు హాజరవుతారని అదేవిధంగా ఈ కన్వెన్షన్ లో ప్రధానంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిశోధనలు కావలసిన ఫెలోషిప్పు, విద్యార్థి సంఘం ఎన్నికలు, టీచింగ్ నాన్ టీచింగ్ రిక్రూట్మెంట్, విశ్వవిద్యాలయాల భూముల పరిరక్షణ, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి వంటి అంశాలపైఈ కన్వెన్షన్‌లో చర్చించబోతున్నట్లు ఆయన తెలిపారు కావున విద్యా శ్రేయోభిలాషులు అందరూ ఈ కన్వెన్షన్ విజయవంతం కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ పియు ఉపాధ్యక్షుడు శేఖర్,సహాయ కార్యదర్శి భానుప్రకాష్ కమిటీ సభ్యులు దత్తు, తౌపిక్,మచ్చేందర్, సుధాకర్,జస్వంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా డ్రైనేజీ పనులు

- పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

జడ్చర్ల, డిసెంబర్10,ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీలో భారీ ఎత్తున అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. మున్సిపల్ పరిధిలోని రూ.14 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ శాఖకు సంబంధించిన పనులను మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. నాగర్‌కర్నూల్ రోడ్డుఏరియా, కావేరమ్మపేట వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయం ప్రక్కన రోడ్డుకు అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలని సూచించారు. ఈమేరకు విద్యుత్ శాఖ అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు.మున్సిపల్ కమిషనర్ జి లక్ష్మారెడ్డి, ఈఈ విజయ భాస్కర్ రెడ్డి, డీఈ మల్లేష్, ఏడీ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి తగిన సలహాలు సూచనలు తెలియజేశారు.

బిజెపి అభ్యర్థులను గెలిపించండి గ్రామాభివృద్ధికి పాటుపడండి

◆ బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు

గద్వాల టౌన్ డిసెంబర్ 10, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల, ధరూరు, కేటీ దొడ్డి,గట్టు మండలాలలో జరిగే మొదటి విడత సర్పంచ్ వార్డు మెంబర్ల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరిచినఅభ్యర్థులను గెలిపించి గ్రామఅభివృద్ధికి పాటుపడాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు ఓటరులను అభ్యర్థించారు. గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు సక్రమంగా గ్రామానికిచేరడానికి బిజెపి సర్పంచ్అభ్యర్థులు దోహదం చేస్తారని తెలిపారు. ప్రస్తుతం అమలుఅయ్యే పథకాలలో కేంద్ర ప్రభుత్వవాటాతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని గుర్తుచేశారు. మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకేఅరుణమ్మ నేతృత్వంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. మొదటి విడతలో జరుగుతున్న ఎన్నికలలో బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ వార్డు మెంబర్లు గుర్తులకు ఓటు వేసిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా యువనాయకురాలు డికె. స్నిగ్ధరెడ్డి నాయకత్వాన్నీ బలపర్చలని ఆయన కోరారు.

ప్రత్యేక పూజలో ఆలశ్రీకాంత్ రెడ్డి

అన్నాసాగర్‌లో మాట్లాడుతున్న ఆల శ్రీకాంత్‌రెడ్డి

భూత్పూర్,డిసెంబర్ 10,ప్రభాతవార్త : భూత్పూర్ మండలంలోని గ్రామపంచాయతీలకు మూడో విడతగా ఈ నెల 17న జరిగే ఎన్నికలకు గాను అన్నాసాగర్ జీపీకి సర్పంచి అభ్యర్థిగా పోటీచేస్తున్న బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఆల శ్రీకాంత్‌రెడ్డి ఇతర వార్డు సభ్యుల ప్రచారం బుధవారం అన్నాసాగర్ గ్రామంలో నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంగా గ్రామంలోని నూతన ఆలయంలో సర్పంచి అభ్యర్థి ఆలశ్రీకాంత్ రెడ్డితో పాటు ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అభ్యర్థి ఆల శ్రీకాంత్‌రెడ్డి ఇతర నాయకులు గొడుగు అంజనేయులు పాల్గొన్నారు.

గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

గద్వాల టౌన్ డిసెంబర్10, ప్రభాతవార్త: స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించండీ అని గద్వాల నియోజకవర్గ ప్రజలకు బాసు హనుమంతు నాయుడు కోరారు. నేడు జరిగే సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పోరులో గులాబీ జెండా ఎగురవేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ప్రతి కార్యకర్త సర్పంచ్,వార్డు సభ్యుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కేసీఆర్ హయాంలో రాజుగా బతికిన రైతులు కాంగ్రెస్ పాలనలో పస్తు లుండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మార్పు పేరుతో కొలువుదీరిన రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను నిలువు దోపిడీతోపాటు కష్టాలకు గురి చేస్తూన్నారని అన్నారు.

రావల్ చెరువు గ్రామాభివృద్ధికి కృషి చేస్తాం

ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ జయమ్మ, ఉప సర్పంచ్ రాణి

ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ జయమ్మ, ఉప సర్పంచ్ రాణి

ఇటిక్యాల డిసెంబరు 10 ప్రభాతవార్త: ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని 29 గ్రామపంచాయతీలకు ఈనెల 17వ తేదీన మూడవ విడతలో సర్పంచ్ ఎన్నికలు జరుగున్నాయి. మంగళవారం నామి నేషన్ల ఉపసంహరణ అనంతరం ఇటిక్యాల మండల పరిధిలోని మొగలి రావల్ చెరువు గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఆర్. జయమ్మ. ఉప సర్పంచ్ గా కే.రాణిని ఉప సర్పంచ్‌గా వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ జయమ్మ. ఉప సర్పంచ్ రాణి మాట్లాడుతూ గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధి కోసం ఐకమత్యంతో ఏకగ్రీ వంగా సర్పంచ్. 8 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రజలిచ్చిన అవకాశంతోగ్రామా భివృద్ధి కోసం కృషి చేస్తామనిసర్పంచ్ జయమ్మ ఉప సర్పంచ్ రాణి వివరించారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం. డ్రైనేజీల నిర్మాణం. వీధిలైట్ల ఏర్పాటు.అలాగే అర్హులైఉండి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సంక్షేమ పథకాల ను గ్రామ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామన్నారు.అదేవిధంగా సర్పంచుగా 8వార్డు మెంబర్లు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు గ్రామ ప్రజలు సహకరించినందుకు అలాగే ప్రజలు మాకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కుమ్మరి నాగమ్మ ప్రచారానికి అండగా నిలుస్తున్న ఓటర్లు

దేవరకద్ర, డిసెంబరు 10 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం జినుగురాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కుమ్మరి నాగమ్మ నిర్వహిస్తున్న ప్రచారానికి ఓటర్లు అండగా నిలుస్తున్నారు. అడుగడుగున ఆమెకు బ్రహ్మరథం పడుతూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో సర్పంచ్ గా పోటీ చేయడం జరుగుతుందన్నారు. మీ ఇంటి ఆడ బిడ్డగా తనను ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను కుమ్మరి నాగమ్మ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సాయిలు, నరహరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

◆ 26 గ్రామ పంచాయతీలలో 91 అభ్యర్థులు
◆ 201వార్డులకు 497 అభ్యర్థులు
◆ సమసాత్మక గ్రామాలలో ప్రత్యేక బందోబస్తు

ఎన్నికల సామాగ్రిని తరలిస్తున్న దృశ్యం

వంగూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త: నేడే పోలింగ్...! నేడు సామాన్యుడే సామ్రాట్... ఓటే వజ్రాయుధం... చూపుడు వేలే భవితకు బంగారు బాట చూపే బ్రహ్మాస్త్రం.. విజన్ వినాశనం అభివృద్ధి. అవినీతి దార్శనీకత, దోపిడీ ప్రధాన ఆజెండాలుగా ఆలోచించి ఓటు వేయా ల్సిన సమయం ఇది. అవినీతి అరాచకాలను అంతం చేయాలన్న ప్రతి అడుగులో అభివృద్ధి జరిగి అంతకంతకు ముందుకు... అవినీతి అరాచ కాలను అంతం చేయాలన్న ప్రతి అడుగులో అభివృద్ధి జరిగి అంతకంతకు ముందుకు వెళ్లాలన్న...ఉపాధి పెరిగి ఉద్యోగాలు కలిగి వలస జీవితాల్లో మార్పు రావాలన్నా.. కుట్రలు కుయుక్తులు దాడు లు దౌర్జన్యాలను నిరోధించాలన్న ఆలోచించి ఓటు వేయాలి.మొదటి విడత పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. వంగూరు మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లి గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీ వం కావడంతో మిగతా 26 గ్రామ పంచాయతీ లలో ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. 26 గ్రామపంచాయతీ లలో 91 మంది సర్పం చ్ అభ్యర్థులు బరిలో ఉండగా, 201 వార్డులకు 497 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ ఎన్నికల నిర్వహణకు 652 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. మండలంలోని 5సమస్యాత్మక గ్రామాలు కోనాపూర్, పోల్కంపల్లి, చౌదర్‌పల్లి, తిప్పారెడ్డిపల్లి, రంగాపూర్ గ్రామాల లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి బ్రహ్మచారితెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రూట్ అధికారులను ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బందితో కలిసి పర్యవేక్షణ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని ఓటర్లు, ప్రజలు వివిధ పార్టీల నాయకులు గుర్తించాలన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంలోని ఓఫంక్షన్ హాల్‌లోపోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు అధికారులకు పోలింగ్ సామాగ్రిని అందించేందుకు ఏర్పాటుచేసి, పోలింగ్ పత్రాలను బాక్సులను పోలింగ్ కేంద్రంలో నిర్వహించే సామాగ్రిని అందించి పోలింగ్ కేంద్రాలకు బస్సుల ద్వారా తరలించారు.

హక్కుల ఉల్లంఘనకు పాల్పడడం నేరం

◆ బాధ్యతగా మెలగాలి ◆ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర

మాట్లాడుతున్న ఇందిర

మహబూబ్ నగర్, డిసెంబర్10,ప్రభాతవార్త: రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను తెలుసుకొని సమాజంలో బాధ్యతగా మెలగాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలులో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో మనిషికి రాజ్యాంగం కొన్ని హక్కులను కల్పించిందని వాటిని మంచి పనులకు ఉపయోగించేలా కృషి చేయాలన్నారు. హక్కుల ఉల్లంఘన కు పాల్పడితే నేరమవుతుందని, బాధ్యతను మరిచి ఎవరు ప్రవర్తించవద్దని సూచించారు. నేర ఆరోపణలతో జైలుకు వచ్చి స్వేచ్ఛ హక్కును కోల్పోతున్నారని సూచించారు. ఇక్కడ శిక్షణ కాలంలో సత్ప్రవర్తనతో మెలిగి బయటికి వెళ్లాక తప్పులు చేయకుండా బాధ్యతగా మెలగాలని సూచించారు. తప్పు చేసిన మనిషికి జైలు అనేది మారడానికి ఒక అవకాశం గా భావిం చాలని సూచించారు. తమపై ఆధారపడిన కుటుంబాలు, తల్లిదండ్రుల బాధ్యతలను గుర్తుచేసుకొని సమాజంలో గౌరవంగా బతికేలా మారాలని అన్నారు. ఖైదీల సంక్షేమం విషయంలో ఇబ్బంది జరిగితే వెంటనే జైలు అధికారులకు తెలపాలని అన్నారు. జైల్లో శిక్షణ కాలంలో సత్ప్రవర్తనతో మెలిగి ఆసక్తి కలిగిన రంగంలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందేలా తయారు కావాల ని సూచించారు.కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఏ.వెంకటేశం,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ రవీందర్‌నాయక్, న్యాయ వాదులు టి.కృష్ణ, యోగేశ్వర్‌రాజ్, కార్తీక్, మల్లారెడ్డి,శివరాజ్, పిఎల్వి యాదయ్యపాల్గొన్నారు.అంతకు ముందు ఏనుగొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.

మానవ హక్కులను పరిరక్షిద్దాం.. వివక్షలేని సమాజాన్ని నిర్మిద్దాం!

◆ జాతి, మత, లింగ, రాజకీయ కారణాలతో ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదు ◆ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్

నారాయణపేట, డిసెంబరు 10 ప్రభాతవార్త : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నారాయణపేట టౌన్ మార్కండేయ దేవాలయంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణపేట బి.సాయి మనోజ్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర, రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ఏటా డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రతి సంవత్సరం ఓ అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని మానవహక్కుల దినోత్సవాన్ని ఐరాస నిర్వహిస్తుంది. మానవ హక్కుల ప్రధాన లక్ష్యాలు జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ, ఇతర కారణాలతో వివక్ష లేని జీవనం గడపాలి. చిత్రహింసలు, క్రూరత్వం నుంచి బయటపడడం,వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి దురాచారాల నుంచి రక్షణ పొందడం, నిర్బంధం లేని జీవన విధానం, స్వేచ్ఛగా స్వదేశంలో, విదేశాలలో పర్యటించే హక్కు, సురక్షిత ప్రాంతాలలో జీవించే హక్కు, బలవంతపు పనుల నుండి విముక్తి లభించాలి. విద్యా హక్కు ద్వారా పిల్లలకు స్వేచ్ఛ , మానవ హక్కుల పరిరక్షణకు, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరంసాగాల్సిన కృషికి గుర్తుగా ఈరోజును మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచమంతా పాటిస్తోంది. మానవ హక్కుల పట్ల నిర్లక్ష్యం, తిరస్కారాలు క్రూరమైన దుష్కృత్యాలకు కారణమయ్యాయి. ఇవి మానవాళి అంతరాత్మకు గాయం చేశాయి. భావప్రకటనా స్వేచ్ఛ, విశ్వాసాల విషయంలో స్వేచ్ఛ, భయం నుంచి, లేమి నుంచి విముక్తిని పొందే స్వేచ్ఛ ఉన్న ప్రపంచాన్ని ఆవిష్కరించుకోవడం ప్రజలందరి అత్యున్నత ఆకాంక్ష. నిరంకుశత్వానికి, అణచివేతకు వ్యతిరేకంగా మనుషులు చిట్టచివరి మార్గంగా తిరుగుబాటును ఆశ్రయించకుండా ఉండాలంటే మానవ హక్కులను చట్టబద్ధ పాలన రక్షించాలి. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.రాజ్యాంగ రచన భారత ప్రజలకు ఉపయోగం గురించి విద్యార్థులకు తెలియజే సారు. బానిసలుగా మారడం, బాలల హక్కుల దుర్వినియోగం, పిల్లల అక్రమ రావణాలు,ఆరోగ్యం,విద్యకు సంబంధించి అవగాహన కల్పించారు. ట్రాఫికింగ్ , కమర్షియల్ లైంగిక దోపిడీ బాధితులు, అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు ఆంశాల పై అవగాహన కల్పించారు.తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్ద వారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ, పురుష ఆధిక్యత, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డిగే హోమ్ గురించి సీనియర్ సిటిజన్స్ చట్టాలు వయోవృద్ధులకు న్యాయ సేవలు పథకాలు అనుగుణంగా సామాన్య ప్రజలు ఏవిధంగా న్యాయం పొందాలి పలు చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కే.సురేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ .కే.లక్ష్మపతి గౌడ్, చీఫ్ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సెల్, పారాలీగల్ వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పుట్టిన పురిటి గడ్డకు సేవలందించాలన్నదే లక్ష్యం

ఉప్పరి పల్లిలో ప్రచారంలో పాల్గొన్న ఎన్నారై అడ్వైజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి

ఉప్పునుంతల, డిసెంబరు10 ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల్లో అవకాశం కల్పించండి అభివృద్ధి చేపడుతామని ఇంటింటికి తిరిగి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఉప సవరణ జరిగిన వెంటనే గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామపంచాయతీ ఎస్సీ (జనరల్) రిజర్వుడు కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి చింతగాళ్ళ శ్రీనివాసులు బుధవారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అంతకుముందు శ్రీ కేదారేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. అభ్యర్థి ప్రచారానికి మద్దతుగా మండల కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.అమెరికాలో స్థిరపడి గ్రామాభివృద్ధే లక్ష్యంతో పుట్టిన పురిటి గడ్డకు సేవలందించాలని అమెరికా నుంచి తన గ్రామానికి వచ్చానని ప్రజలు ఆశీర్వదించి గ్రామపంచాయతీ సర్పంచిగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎన్నారై అడ్వైజర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ అమరేందర్ రెడ్డి ప్రజల ముందుకు వెళ్ళి అభ్యర్థిస్తున్నారు. ఉప్పరపల్లి జరనల్ మహిళ కావడంతో ఎన్నారై అడ్వైజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి సతీమణి బొజ్జ గీత అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి సతీమణి అనంత విజయలక్ష్మి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.ఏది ఏమైనా ప్పటికీ ఇద్దరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ప్రచారంలో దిగారు. కానీ అనంత విజయలక్ష్మికి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ప్రజల ముందుకు వెళ్లారు. డిసిసి ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి, పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి లు ప్రచారం ముమ్మరంగా చేస్తున్నారు. మర్రిపల్లి గ్రామ సర్పంచ్ జరనల్ కావడంతో డిసిసిబి డైరెక్టర్ , సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్ రావు గ్రామాభివృద్ధి కోసం పాటుపడాలని లక్ష్యంతో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామచంద్రయ్య ఒకసారిఅవకాశం కల్పించాలని ఓటర్ల ముందుకు వెళ్లి అభ్యర్థిస్తున్నారు.బిజెపి కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో ప్రజలకు అందించకపోవడం తమ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

పోలింగ్ కేంద్రల వద్ద భద్రత కట్టుదిట్టం

మొదటి పేజీ తరువాయి భాగం..

చెక్ చేసి నివేదిక ఇవ్వాలి.

– ఏ చిన్న విషయం వచ్చినా పై అధికారులకు వెంటనే సమాచారం అందించాలి. ఆలస్యం చేయకూడదు అని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు క్యూలో నిలబడే సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా సిబ్బంది క్రమశిక్షణను కాపాడాలని, పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతిసిబ్బంది తమ పై అధికారి ఆదేశాలు వచ్చే వరకు విధుల్లో నిష్టగా, శ్రద్ధగా ఉండాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా,సమస్యలేమీ లేకుండా జరగేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, దిదిళీ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ గౌడ్, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అద్భుతాలు సృష్టించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

పాలమూరు విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థి రామావత్ రవికుమార్ కి బంగారు పాతకం రావడం చాలా సంతోషం అని,ఎంఎస్ఎన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి రూ.10 కోట్లతో 1200 సీటింగ్ కెపాసిటీ తో ఆడిటోరియం నిర్మించుకోబోతున్నాము అని, రూ.10.17 లక్షల విలువగలిగిన రిటి మేకింగ్ మెషిన్, ఎస్‌బిఐ గణేష్ నగర్ వారి సౌజన్యంతో అంబులెన్సు 10కోట్ల విలువ చేసే అంబులెన్సు ప్రస్తుత ఏంపి.మహబూబ్నగర్ గారు అందించారని అన్నారు. ముఖ్య వక్త సరోజ గుల్లపల్లి మెల్బోర్న్ ఆస్ట్రేలియా వారు మాట్లాడుతూ మహిళలు మరియు యువతర యువత ఎదుర్కొనే పాలు మహిళలు మరియు యువతర యువత ఎదుర్కొనే పలు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలన్నారు.సమస్యను పరిష్కరించి మంచి అనుభవం గడించి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని, దేశ భవిష్యత్తు యువత శక్తి పై ఆధారపడి ఉందని, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పీజీ మొదటి సంవత్సరంలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దిశగా సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ కే ప్రవీణ, ప్రిన్సిపల్స్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రవికాంత్,యాంకర్ భూమయ్య, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రవికుమార్ డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ గాలేన్న, డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ చిన్నా దేవి, డాక్టర్ ఈశ్వర్ కుమార్, డాశివకుమార్ సింగ్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మక్తల్‌లో పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

పండగ సాయన్న వర్ధంతి నిర్వహిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త : ప్రజా వీరుడు పండుగ సాయన్న ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకొని బీసీలు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలని పండుగ సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని ఈసరి శ్రావణ్ కుమార్ అన్నాడు. పండుగ సాయన్న భూస్వాములు పెత్తందారులు దౌర్జన్యాలను ఎదిరించి పేద ప్రజలకు న్యాయం చేసిన మహావీరుడు పండుగ సాయన్న అని కొనియాడారు. మక్తల్ నియోజకవర్గం లో ప్రజా వీరుడు పండుగ సాయన్న విగ్రహం ఏర్ప

గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

◆ ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసులు అప్రమత్తంగా ఉండాలి
◆ నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ డా. వినీత్

హాజరైన పోలీస్ సిబ్బంది

మద్దూరు, డిసెంబరు 10 ప్రభాతవార్త : మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కోస్గి, గుండుమల్, మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో ఎన్నికల నిర్వహణను శాంతియుతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా జరిపేందుకు నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డా. వినీత్ తెలిపారు. మద్దూరు, కొత్త పల్లి మండలలకు గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బందికి మద్దూర్ మండలంలోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో, కోస్గీ, గుండుమాల్‌లో బందోబస్తు కు వచ్చిన పోలీసులకు పంచాక్షరి ఫంక్షన్ హాల్‌లో ఎస్పీ భద్రత పరమైన సూచనలు చేశారు. పోలీసు ఫోర్స్:ఈ నాలుగు మండలాలకు మొత్తం 650 మంది పోలీసు ఫోర్స్,02 టిఎస్ఎస్‌పి బెటాలియన్స్, సిఐడి నుండి వచ్చిన ఫోర్స్ తో బారి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఈ నాలుగు మండలాల్లో మొత్తం 67గ్రామ పంచాయతీలు ఉండగా,12ఏకగ్రీవం అయ్యాయని, మిగతా55 గ్రామపంచాయతీలకు పోలింగ్ నిర్వహణ జరుగుతోందని తెలిపారు. అందులో 13 సమస్యత్మక గ్రామ పంచాయతీలు ఉన్నాయి అని, అందులో 27సమస్యత్మక పోలింగ్ కేంద్రాలుగుర్తించబడినట్లు ఎస్పీ పేర్కొన్నారు. సమస్యాత్మక గ్రామపంచాయతీలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కువ పోర్స్‌తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధి నిర్వహణలో బాధ్యత రాహితంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మద్దూరు, కొత్తపల్లిలో మండలాలకు మొత్తం 18 రూట్లు గా, కోస్గి , గుండుమాల్ మండలలో 15 రుట్లూ గా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రూట్‌మొబైల్ ఆఫీసర్లు నిరంతరంపెట్రోలింగ్ నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలని, గ్రామాలలో గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, ఓటర్లను ప్రలోభ పెట్టడానికి మద్యం, డబ్బులు పంపిణీ, రాజకీయ పార్టీలు ప్రచారం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలింగ్ బూత్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉంటూ పోలింగ్ బూత్ వద్ద క్యూలైన్స్ మెయింటెన్ చేయాలని, ఎలాంటి గొడవలు జరుగకుండా శాంతియుతంగా పోలింగ్ జరిగే విధంగా చూడాలని ఆయన తెలిపారు. పోలింగ్ బూత్ నుండి 200 మీటర్ల వరకు ప్రజలు దూరంగా ఉండాలని అత్యవసరమైతే వెంటనే సంబంధిత లోకల్ పోలీసులకు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ కి సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎన్నిక సమయంలో ప్రతి పోలీసు అధికారి తన డ్యూటీని పూర్తిగా నిబద్ధతతో నిర్వర్తించి, న్యాయబద్ధంగా నిష్పక్షికంగా పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ముందస్తు చర్యలు తీసుకుని శాంతి భద్రతలను కాపాడడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా, ప్రతి సమస్యాత్మక గ్రామం-పోలింగ్ కేంద్రంలో అదనపు ఫోర్స్‌ను మోహరించి మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎవరైనా భంగం కలిగించే ప్రయత్నం చేస్తే ఎవ్వరినీ విడిచిపెట్టమని, అల్లర్లు, భయభ్రాంతులు సృష్టించాలని చూస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను ఎవరైనా దెబ్బతీయాలనే ఉద్దేశంతో చుట్టూ తిరిగే వ్యక్తులు, గుంపులు ఎవరైనా ఉన్నా వెంటనే అరెస్టులు చేసి, కఠినంగా వ్యవహరిస్తాం" అని స్పష్టం చేశారు. ప్రజలు ధైర్యంగా, భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించాలని, అనుమానాస్పదంగా కనిపించే కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్ లు, సీఐ సైదులు, ఎస్సైలు విజయ్ కుమార్, బాలరాజు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి

■ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

ఎన్నికల సామాగ్రిని పరిశీలిస్తున్న గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల టౌన్ డిసెంబర్ 10, ప్రభాతవార్త: గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ఆయా విధులు నిర్వహించే అధికారులు పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో గద్వాల మండలానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్‌లిస్ట్‌లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించి తగు సూచనలు చేశారు.పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులు సాయంత్రం లోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులుతమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలివెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం, గద్వాల ఎంపీడీవో శైలజ, తహసిల్దార్ మల్లికార్జున్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించని హోటళ్లపై అధికారుల చర్యలేవి?

ఫ్రెండ్స్ కేఫ్‌పై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న పట్టణ హిందూ వాహిని శాఖ సభ్యులు

వనపర్తి, డిసెంబరు 10, ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో పరిశుభ్రత పాటించని హోటళ్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ హిందు వాహిని శాఖ కార్యకర్తలు కోరారు. వనపర్తి పట్టణం లోని అంబేత్కర్ చౌరస్తా లో గల ముజిబ్, రహమాన్ యజమానులకు చెందిన ఫ్రెండ్స్ కేఫ్‌లో పని చేస్తున్న వంట మాస్టర్ ఈనెల 6వ తేదీన రాత్రి 10 గంటల సమయం లో హోటల్ ముందు పూరి, ఇడ్లిలు బిర్యానీ చేసే స్థలంలోనే బాత్రూం చేసాడు (మలం) శుభ్రం చేసుకోకుండా చేతులు కడగకుండా మరుసటి రోజు ఏడవ తేదీన ఉదయం టిఫిన్ కోసం రెడీ చేసుకుంటున్న పదార్థాలపై, వంట సామాగ్రిపై చేతులు పెట్టి కలపడం జరిగిందని హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఖిమ్య నాయక్‌కు ఫిర్యాదు చేసారు. సదరు వ్యక్తిని ఎందుకు ఇలా చేస్తున్నారు అని అడిగితే ఏమి కాదు లెండి ఇంటికి వెళ్ళి కడుక్కుంటా అని చెప్పడం కొసమెరుపు. ఈ విషయాన్ని ఆహార నియంత్రన అధికారికి విషయాన్ని తెలియజెద్దాం అని ఎన్నో సార్లు ఫోన్ చేసిన కనీస స్పందన లేదని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ కూడా సరైన సమాధానం ఇవ్వకపోతే స్థానిక మున్సిపల్ అధికారులకి ఈ సమాచారం తెలియజేసిన వెంటనే స్పందించి హోటల్ కు తాళాలు వేశారని తెలిపారు. ఈ సందర్భంగా పరిశుభ్రత పాటించని సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మున్సిపల్ అధికారులు సీజ్ చేసిన హోటల్ ను తిరిగి ప్రారంభించకూడదని కోరారు. ప్రజల ప్రాణాలను లెక్కచేయని హోటల్ యజమానులపై అలాగే పరిశుభ్రత పాటించని హోటల్‌ళ్లను తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

● ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
● డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల సందర్శన
● ఎన్నికల సామాగ్రి పంపిణీ పర్యవేక్షించిన కలెక్టర్

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్, గండీడ్, మహ్మదాబాద్, డిసెంబర్10,ప్రభాతవార్త: జిల్లాలో నేడు నిర్వహించే తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.తొలిదశలో గండీడ్,మహమ్మదాబాద్, నవాబ్‌పేట్, రాజాపూర్, మహబూబ్ నగర్, ఐదు మండలాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎన్నికలు జరగనున్నట్లు,ఉదయం 7 గంటల నుండి 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని,మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని,ఉప సర్పంచ్ పరీక్ష ఎన్నిక కూడా పూర్తి అవుతుందని తెలిపారు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తొలిదశలో ఎన్నికలు జరుగనున్నగండీడ్,మొహమ్మదాబాద్,రాజాపూర్, మహబూబ్‌నగర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా,జరిగేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.5మండలాల్లో 139 జి.పి.లలో,1188 వార్డ్ సభ్యుల స్థానాలకు

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

గాను 10 జి.పి.లలో ,264 వార్డ్ సభ్యుల స్థానాలు ఏకగ్రవం జరుగగా 129 గ్రామ పంచాయతీలలో 923 వార్డ్ సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు మొత్తం 3,097 మంది పి.ఓ,ఓ.పి.ఓ లు పోలింగ్ సిబ్బంది నియామకం చేసినట్లు తెలిపారు. అలాగే పర్యవేక్షణ కోసం 34 జోన్లకు రిజర్వ్ తో కలిపి38 మంది జోనల్ అధికారులు,46 రూట్ లకు 48 రూట్ అధికారులు రిజర్వ్ తో కలిపి నియమించినట్టు ఆమె తెలిపారు. పోలింగ్ సామగ్రి ఇప్పటికే అన్ని దీళిది కేంద్రాలనుండి పంపిణీ అయితున్నందున. శిబ్బీ, వీశిబ్బీ సామగ్రిని తీసుకున్న తర్వాత తమ నియమిత పోలింగ్ స్టేషన్లకు చేరి పోలింగ్ కంపార్ట్మెంట్ పోలింగ్ ప్రాంగణం గుర్తించి, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కు,మైక్రో ఆబ్జర్వర్ లను నియమించి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారుక్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా, పారదర్శకంగానిర్వహించడానికి అన్ని భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తొలివిడత 5 మండలాల్లో 1,60,308 ఓటర్లు ఉన్నారని తెలిపారు .129 సర్పంచ్ లకు 433 మంది,923 వార్డ్ సభ్యులకు 2459మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్,ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్‌లు ఉన్నారు.

206 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు

● 486 సిబ్బందితో అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంపీడీ పరిణత

పెద్దమందడి, డిసెంబరు 10 ప్రభాతవార్త: పెద్దమందడి మండలంలోని స్థానిక సర్పంచుల ఎన్నికలకు 206 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తాళ్ల పరిణత తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కౌంటింగ్ పూర్తి చేస్తున్నట్టు వారు తెలిపారు. ఎన్నికల సిబ్బందికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, సిబ్బందికి ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారని తెలిపారు.

ఓటింగ్ సామాగ్రితో బయలుదేరుతున్న సిబ్బంది

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యం

ఏఐసీసీ పరిశీలకులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతలలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతల, డిసెంబరు 10 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా బుధవారం ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో సర్పంచ్ అభ్యర్థి చింతగాళ్ళ శ్రీనివాసులుకు మద్దతుగారోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ప్రజల పక్షాన్నే ఉంటుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని అన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పేదవాడికి ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రజల సొమ్మును దోచుకున్నారు తప్ప పేదలకు చేసిందేమి లేదన్నారు. ఈనెల 17న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి నల్లమల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి గిఫ్టుగా అందజేద్దామని పిలుపునిచ్చారు. మండలంలో ఇప్పటికే సూర్యతండాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నారాయణ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వివరించారు. మిగిలిన 26 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయ ఢంకా మోగించాలని ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజితమల్లేష్, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, సర్పంచు అభ్యర్థి చింత గాళ్ళ శ్రీనివాసులు, పార్టీ శ్రేణులు, పోటీ చేసే వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల శాశ్వత అభివృద్ధే లక్ష్యంగా కెసిఆర్ పాలన

◆ సంక్షేమ పథకాల కోతల పాలన రేవంత్ రెడ్డిది
◆ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మాట్లాడుతున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి రూరల్, డిసెంబరు 10 ప్రభాతవార్త: రెండవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా అంకూరు,చింగుంటపల్లి, అచ్యుతాపురం గ్రామాల బిఆర్ఎస్ అభ్యర్థులు పృథ్వీనాథ్‌రెడ్డి, ధర్మశాస్త్ర,శాంతన్న తరపున విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేండ్లు అయిన ఒక్కటంటే ఒక్క సంక్షేమ పథకాన్ని కొనసాగించలేకపోయిందని అన్నారు. కొత్త పథకాలు ఇవ్వకుండా గతంలో ఉన్న పథకాలకు కోత పెట్టిందని విమర్శించారు. యూరియా కోసం రైతుల అగచాట్లు,బోనస్ బకాయిలు,రైతుభరోసా ఎగవేత,చాలిచాలని కరెంటు,మద్దతు ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. మహిళలకు రూ.2500,వృద్ధులకు 4000,తులం బంగారం, నిరుద్యోగులకు రూ. 2లక్షలఉద్యోగాలు విద్యార్థులకు విద్యాభరోసా, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్, గ్యాస్ సబ్సిడీ వంటి హామీలు అమలు చేయకుండా ఓట్లు అడిగే నైతికత కాంగ్రెస్ పార్టీకి లేదని ఘాటుగా విమర్శించారు.ప్రజలు ఆలోచించికెసిఆర్ పాలనకు,రేవంత్ రెడ్డి పాలనను బేరీజు వేసుకొని మంచి నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్,మండల అధ్యక్షులు మాణిక్యం, రవిప్రకాష్ రెడ్డి, యువత అధ్యక్షులు చిట్యాల రాము, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల పరిశీలన

◆ రాజాపూర్, మహబూబ్‌నగర్ మండలాల్లో సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ దేవి సందర్శన

మహబూబ్‌నగర్ డిసెంబర్10,ప్రభాతవార్త: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న మహబూబ్ నగర్ రూరల్ మండలం, రాజాపూర్ మండలంలో సాధారణ ఎన్నికల పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయనీ దేవి ఐ.ఎ.ఎస్.బుధవారం పర్యటించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు రాజాపూర్, మహబూబ్‌నగర్ రూరల్‌మండలలో జరగనున్నదృష్ట్య రాజాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మహబూబ్ నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీని ఆమె పర్యవేక్షించారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి

● మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ ● కోడేరులో భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ

కోడేరులో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకీ

మహబూబ్‌నగర్‌రూరల్, డిసెంబర్10,ప్రభాతవార్త: ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ ధరావత్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని కోడూరు గ్రామంలో పోలింగ్ కేంద్రాలలో పరిశీలించారు. నేడు పంచాయతీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా బుధవారం కోడూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి. జానకి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయడానికి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శాంతియుత, నిష్పక్షపాత ఎన్నికలు జరగడానికి విస్తృత భద్రతా చర్యలు తీసుకున్నాం.ఓటర్లు ధైర్యంగావచ్చి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలి"అనితెలిపారు.జిల్లా పోలీసులు గ్రామా ల్లో పటిష్టమైన భద్రత, మొబైల్ పార్టీలు, పికెటింగ్, స్ట్రైకింగ్‌ఫోర్సులు మొదలైన అన్నిఏర్పాట్లు సిద్ధం చేశామనిచెప్పారు.ఈ సందర్శనలో మహబూబ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థులను గెలిపించండి

● బీసీ పాలిటికల్ జెఎసి చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి రూరల్, డిసెంబరు 10 ప్రభాతవార్త: ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా. రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించడంతో బీసీలు రాజకీయంగా చాలా నష్టపోతున్నారని, అందుకే జనరల్ స్థానాలలోనిలబడిన బీసీఅభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని కోరారు. ప్రస్తుతం శీతాకాల పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున దేశంలోని బీసీ ఎస్సీ, ఎస్టీ, సామాజిక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేసి బీసీలకు జనాభాదామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవరశివ, రాష్ట్ర కార్యదర్శి వివిగౌడ్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాచాల